# Visit of External Affairs Minister Dr. S. Jaishankar to Kuwait (June 9-11, 2021)

June 08, 2021

## విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ కువైట్ పర్యటన (జూన్ 9-11, 2021)

జూన్ 08, 2021

కువైట్ విదేశాంగ మంత్రి మరియు కేబినెట్ వ్యవహారాల ఉప మంత్రి గౌరవనీయ షేక్ (డా.) అహ్మద్ నాసిర్ అల్-మహమ్మద్ అల్-సాబా ఆహ్వానం మేరకు, విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ 2021 జూన్ 9-11 తేదీల్లో కువైట్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు అలాగే కువైట్‌లోని భారతీయ పౌరులను ఉద్దేశించి కూడా ప్రసంగించనున్నారు. గౌరవనీయ కువైట్ అమీర్‌కు గౌరవనీయ భారత ప్రధాన మంత్రి రాసిన వ్యక్తిగత లేఖను కూడా ఆయన తన వెంట తీసుకెళ్లనున్నారు.

భారత్ మరియు కువైట్‌ల మధ్య నెలకొన్న దౌత్యపరమైన సంబంధాలకు 2021-22 సంవత్సరంలో 60 వసంతాలు పూర్తికానున్నాయి. సాంప్రదాయంగా భారత్ మరియు కువైట్‌ల మధ్య నెలకొన్న సుహృద్భావపూర్వకమైన మరియు సన్నిహిత ద్వైపాక్షిక సంబంధాలు అనేవి పటిష్టమైన ప్రజా అనుసంధానానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కువైట్‌లో దాదాపు 10 లక్షల మంది భారతీయులు నివశిస్తున్నారు. కువైట్‌కు భారత్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలుస్తోంది అలాగే భారత్‌కు ప్రధాన ముడిచమురు సరఫరాదారుగా కువైట్ ఉంది.

ఇటీవలి వారాల్లో, భారత్‌లో కోవిడ్-19 సెకండ్ వేవ్‌పై పోరాటంలో సహాయం అందించడంలో కువైట్ ప్రభుత్వం ముందువరుసలో నిలిచింది. వాయు/సముద్ర మార్గాల్లో లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌ను నిరంతరం, నమ్మకంగా సరఫరా చేస్తామన్న భరోసాను కల్పించింది.

గతంలో, కువైట్ విదేశాంగ మంత్రి మరియు కేబినెట్ వ్యవహారాల ఉప మంత్రి గౌరవనీయ షేక్ (డా.) అహ్మద్ నాసిర్ అల్-మహమ్మద్ అల్-సాబా 2021 మార్చి 17-18 తేదీల్లో భారత్‌లో పర్యటించారు. ఆ పర్యటన సందర్భంగా విదేశాంగ మంత్రుల స్థాయిలో జాయింట్ కమిషన్‌ను ఏర్పాటుకు ఇరు దేశాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**

**జూన్ 08, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.